# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 50, EDITOR:CHERUKU UPENDAR, DATE : SUNDAY 11 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 50, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 11 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## 14 రోజుల రిమాండ్‌కు అప్సర హత్య కేసు నిందితుడు సాయికృష్ణ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

గుడికి వచ్చిన అమ్మాయిని వలలో వేసుకొని హత్య చేసిన పూజారి సాయికృష్ణకు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. అప్సర హత్య కేసులో శుక్రవారం సాయికృష్ణను పోలీసులు అరెస్టు చేశారు. ఆయన్ని పూర్తిగా విచారించిన తర్వాత అప్సర డెడ్‌బాడీ ఉన్న ప్రాంతాన్ని వెలికి తీశారు. అక్కడ ఉన్న మృతదేహాన్ని పోస్టు

మిగతా 2లో...

## ఈటల రాజేందర్‌కు హైకమాండ్ కీలక బాధ్యతలు!

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ బీజేపీలో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నాయా..? అంతే అవునని సమాదానం వస్తుంది .ఈ క్రమం లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ వ్యూహ రచన చేస్తోంది. రాష్ట్రంపై స్పెషల్ ఫోకస్ పెట్టిన బీజేపీ పెద్దలు ఏ చిన్నపాటి అవకాశం వచ్చినా సరే సువర్ణావకాశంగా మలుచుకుంటున్నారు. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు, ఉద్యమాకారుడు అయిన ఈటల రాజేందర్‌కు హైకమాండ్ కీలక బాధ్యతలు కట్టబెట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. బీజేపీ ప్రచార కమిటి చైర్మన్‌గా ఈటల పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇక అధికారిక ప్రకటన మాత్రమే మిగిలుందని తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో బీసీ నాయకత్వాన్ని సీఎం అభ్యర్థిగా బీజేపీ జనాల్లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది. అందుకే రాష్ట్ర బీజేపీలో ఇప్పుటికిప్పుడు కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుడికి పెద్ద పీట వేశామన్న భావన జనాల్లోకి పెద్దఎత్తున తీసుకెళ్లడానికి కూడా ఈటలకు ఈ పదవి ఇస్తున్నారనే

మిగతా 2లో...

# సర్వే ఆధారంగానే.. గులాబీ టిక్కెట్లు




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ బంధువులకు టిక్కెట్ కోసం ఒత్తిడి చేయవద్దని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకత్వం పార్టీ ఎమ్మెల్యేలను కోరింది. మెరిట్, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని నాయకత్వం స్పష్టం చేసింది. కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ వయస్సు, ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా తమను రిలీవ్ చేయాలని, వారి స్థానంలో తమ బంధువులను పరిగణనలోకి తీసుకోవాలని పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావును అభ్యర్థించారు. పార్టీ అధిష్టానం తమకు టిక్కెట్లు నిరాకరించిన నేపథ్యంలో మరికొంత మంది తమ బంధువులకే టిక్కెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమకు, తమ బంధువులకు టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. బాన్సువాడ ఎమ్మెల్యే, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,

మిగతా 2లో...

## తెలంగాణ దృష్టి అంతా ఖమ్మం సభపైనే

ఖమ్మం- ప్రభాత సూర్యుడు



'ఖమ్మంలో బీజేపీ ఎక్కడుంది? అక్కడ లక్ష మందితో బహిరంగ సభను నిర్వహించే సత్తా ఖమ్మం బీజేపీ నాయకులకు ఉందా? ఖమ్మం బీజేపీ నాయకులకు సభ నిర్వహించడమే చేతకాదు" అనే దుష్ప్రచారం జరుగుతోంది. మీ తరపున నేను సవాల్ ను స్వీకరించిన. ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించే టైమొచ్చింది. దుష్ప్రచారం చేస్తున్న నేతలకు కనువిప్పు కలిగేలా కనీవినీ ఎరగని రీతిలో బహిరంగ సభను సక్సెస్ చేద్దాం. అందుకోసం మీరంతా

మిగతా 2 లో...

# రైతులకు అండగా కేంద్రం

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్?రెడ్డి పేర్కొన్నారు. పంటలు పండించేందుకు పెద్ద ఎత్తున ఎరువుల సబ్సిడీ ఇస్తూ, పండిన పంటలను సరైన మద్దతు ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. తాజాగా పెంచిన పంటల మద్దతు ధర ఈ ఖరీఫ్? సీజన్?నుంచే అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. శనివారం బీజేపీ రాష్ట్ర ఆఫీసులో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి పలు కీలక విషయాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఎంఎస్పీపై గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. 2014లో దేశ వ్యవసాయ బడ్జెట్?21,933 కోట్లు ఉంటే, తొమ్మిదేండ్లలో లక్షా 25 వేల 33 కోట్లకు పెరిగిందని.. అంటే దాదాపు 5.7 రెట్లు పెరిగినట్లు వివరించారు. కిసాన్? క్రెడిట్? కార్డుల ద్వారా రూ.28,590 కోట్ల వ్యవసాయ ఋణాల మంజూరు, 23 కోట్ల సాయిల్?హెల్త్ కార్డులను అందజేశామన్నారు. బియ్యం ఎగుమతుల్లో 109 శాతం పెరుగుదల జరగగా.. వంట నూనెల దిగుమతి బాగా తగ్గిందన్నారు. ఒకప్పుడు లక్ష కోట్ల విలువైన నూనెల దిగుమతి ఉండేది. ఇప్పుడు రైతుల నుంచి నూనె గింజల సేకరణలో 1500 శాతం పెరుగుదల ఏర్పడినట్లు వివరించారు. పాల ఉత్పత్తి, గుడ్లు, మాంసం ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. గుడ్ల ఉత్పత్తిలో మూడో స్థానం, మాంసం ఉత్పత్తిలో 8వ స్థానం, పప్పుదినుసుల సేకరణలో కూడా 7300 శాతం వృద్ధి సాధించినట్లు తెలిపారు. ఎరువుల విషయంలో గత ఏడాదికి ఈ

మిగతా 3లో...

## పింఛన్ పెంపుతో దివ్యాంగుల సంబరాలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

- దివ్యాంగుల పింఛన్ మరో వెయ్యి పెంచుతూ కేసీఆర్ నిర్ణయం
- తాజాగా పెంచిన పెంపుతో పింఛన్ మొత్తం 4,116/- కు చేరిక



రాష్ట్రంలో దివ్యాంగులకు ఇస్తున్న ఆసరా పింఛన్ మరో వెయ్యి రూపాయలు పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల సంబరాలు జేసుకుంటున్నారు. ఇప్పటికే దివ్యాంగులకు పింఛన్ అందిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రానిది మొదటి స్థానంలో

మిగతా 3లో...

## పుట్టుక నుంచి చావుదాక... అన్ని ఆలోచిస్తున్నాం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



పుట్టుక నుండి చావు దాకా ప్రజలకు ఏం కావాలో ఆలోచించింది సీఎం కేసీఆర్ అని ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఐఖఉః డివిజన్ 5 వ ఫేస్ లోధ టవర్స్ సమీపంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రెండేళ్ల పాటు కష్ట పడి మీ ఎమ్మెల్యే ఈ ఆసుపత్రి వచ్చేలా కృషి చేశారని అన్నారు. 1000 పడకల టిమ్స్ ఆసుపత్రి వస్తుంది, పఠాన్ చెరు లో మరొక సూపర్ స్పెషాలిటీ వస్తుందని అన్నారు. ఇవి ఉన్నా కూడా మీ ఎమ్మెల్యే పట్టుబట్టి ఆసుపత్రి సాధించారని తెలిపారు. కూకట్ పల్లిలో చెరువు బాగైంది, రైతు బజార్ బాగైందన్నారు. పి.జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నీళ్ళ కోసం నాడు ధర్నాలు చేశారని అన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు తెలంగాణలో లేవని తెలిపారు. మహారాష్ట్రలో 9 రోజులకు నీళ్ళు వచ్చే ప్రాంతాలు ఉన్నాయని, హైదరాబాద్ నీటి కష్టాలు తీర్చిండు కేసీఆర్ అని గుర్తు చేశారు. ఇన్వర్టర్లు లేవు, కన్వర్టర్లు లేవు, జనరేటర్లు లేవు అన్నారు. హైదరాబాద్ లోనే కాదు, పల్లెల్లో కూడా 24 గంటల నిరంతర కరెంట్ సీఎం ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ రాకముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 30 శాతం ఉంటే, మే నెలలో అవి 70 కి చేరాయని గుర్తుచేశారు. మన దగ్గర అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదు. కష్ట పడి పని చేస్తే ఇదంతా

మిగతా 3లో...

# ధరణి పోర్టల్ పై సీఎం మాటలు పచ్చి అబద్దాలు

- రెవెన్యూ వ్యవస్థలో కొత్త సమస్యలకు సృష్టికర్త కేసీఆర్
- రైతులకు మేలు కన్నా తీవ్ర అన్యాయమే జరిగింది



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కొండ నాలుకకు మందెయ్యబోతే ఉన్న నాలుక ఊడిందనే సామెత లెక్కనే ఉంది కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి వెబ్ సైట్. ఎన్నికలు సమీపించే సరికి బయటకు వచ్చిన కుంభకర్ణుడు ధరణి వెబ్ సైట్ పై మాయ మాటలు చెప్తున్నాడు. ఉంచాల్నా.. తీసెయ్యాల్నా అంటూ రెచ్చగొట్టే మాటలు చెప్తున్నాడని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయ్యిందట.. 99 శాతం రైతులకు మేలు జరిగిందట.. దళారి, పైరవీకారుల వ్యవస్థ బంద్ అయ్యిందని, తహసీల్దార్ కార్యాల యాల చుట్టూ తిరిగే బాధ తప్పిందని వేదాలు వల్లిస్తున్నాడు. మళ్లీ అధికారం ఇవ్వకపోతే ధరణిని

మిగతా 3లో...

## బీజేపీకి చేరికల తంటా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

సిద్ధాంతాలను పక్కన పెట్టేసి బలోపేతం పేరుతో వాపును పెంచేసుకున్న బీజేపీకి ఇప్పుడు చుక్కలు కనవడుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ తొలి నుంచీ పార్టీనే నమ్ముకుని ఉన్న పాత నాయకులకు.. చేరికల పేరిట వచ్చి చేరిన నేతలకు అస్సలు పొసగడం లేదు. దీంతో తెలంగాణలో బీజేపీ పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్నట్లుగా తయారైంది. బీజేపీ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో పార్టీలోకి చేరికలు ప్రోత్సహించడానికి ఏకంగా చేరికల కమిటీనే ఏర్పాటు చేసి ఆ కమిటీ ఇన్ చార్జిగా బయట నుంచి వచ్చి చేరినఈటలను నియమించారు. అసలు బీజేపీలో

మిగతా 3లో...

# ఈటల రాజేందర్‌కు హైకమాండ్ కీలక బాధ్యతలు!

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం కూడా జరుగుతోంది. అంతేకాదు.. ఈటలతో పాటు డీకే అరుణకు కూడా కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని ఢిల్లీ వర్గాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. గత కొంత కాలంగా బీజేపీలో వివాదాలకు కేంద్ర బిందువుగా ఈటల మారారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేకాదు.. ఈయన రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కూడా వార్తలు గుప్పుమన్నాయి. అసలు బీజేపీలో ఈయన ఇమడలేకపోతున్నారని.. అతి త్వరలోనే భవిష్యత్తు కార్యాచారణ ప్రకటించి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేద న్నట్లుగా వార్తలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో అసంతృప్తితో ఉన్న ఈటలను బీజేపీ పెద్దలకు ఢిల్లీకి పిలిపించుకున్నారు. శుక్రవారం నాడు తన ముఖ్య అనుచరులతో ఈటల అస్సోం వెళ్లారు. అస్సోం సీఎం హేమంత్ బిశ్వశర్మను కలిసి ఢిల్లీ వెళ్లారు ఈటల. అనంతరం హస్తినలో బీజేపీ అగ్రనేతలను రాజేందర్ కలుసుకున్నారు. ఇవాళ అంతా వరుస భేటీలతో ఈటల బిజిబిజీగా గడుపుతున్నారు. ఇవాళ తెల్లారేలోపు లేదా శనివారం ఉదయం 'బీజేపీ ప్రచార కమిటీ చైర్మన్' గా ఈటల పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని ఈటల తన ప్రధాన అనుచరులకు ఈటల సమాచారం ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈటల పేరు గల్లీ నుంచి ఢిల్లీ వరకూ వినిపిస్తోంది.

మొత్తానికి చూస్తే.. బీజేపీలో ప్రచార కమిటీ ఒకటి ఉందని.. చైర్మన్ అని ఎక్కడా లేదు. అయితే కర్ణాటక కాంగ్రెస్‌లో ప్రచార కమిటీ కీలక పాత్ర పోషించింది. అందుకే ఈ ఫార్ములాను తెలంగాణలో బీజేపీ అమలుచేయబోతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈటలకు ఈ పోస్ట్ ఇవ్వడం నిజమే అయితే రాష్ట్ర బీజేపీలో మరోసారి పొలిటికల్ హీట్ పెరడం పక్కా.. ఇందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదని చెప్పుకోవచ్చు. ఎందుకంటే బీజేపీలో ఈటల-బండి వర్గాల మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనేంతలా పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈటలకు ప్రమోషన్ ఇస్తున్నారంటే కచ్చితంగా మరోసారి రచ్చ రచ్చయ్యే ఛాన్స్ ఉంది. వీటన్నింటినీ ఢిల్లీ పెద్దలు ఎలా హ్యాండిల్ చేస్తారో ఏంటో మరి.

# పింఛన్ పెంపుతో దివ్యాంగుల సంబరాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. తాజా పెంపుతో దివ్యాంగుల పింఛన్ మొత్తం 4,116 రూపాయాలకు చేరుకుంది. దీనితో దివ్యాంగుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ భవన్ లో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో వికలాంగులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని అనంతరం సీఎం కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి దివ్యాంగుల పెన్షన్లు పెంచిన సందర్భంగా రాష్ట్రంలో దివ్యాంగుల సమాజం తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మానవీయ పాలనకు ఇదొక నిదర్శనం అన్నారు. దివ్యాంగుల అవసరాలు తెలుసుకొని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5,40,000 మంది దివ్యంగులకు నెలకు 3,016/- ద్వారా నెలకు రూ .180 కోట్లు సం.రానికి రూ.1800 కోట్లు ఖర్చు చేస్తుందని, ఒక్క పెన్షన్ నే కాకుండా వికలాంగుల సహకర సంస్థ ద్వారా అనేక సహాయ ఉపకరణాలు ఉచితంగా అందిస్తూ దివ్యాంగుల కోసం రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారు చేపడుతున్నారు అని అన్నారు. తాజాగా పెంచిన రూ. 1116/- పింఛన్ రాష్ట్రంలో దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా అందించిందని, దీనితో దివ్యంగులల్లో ఒక నూతన ఉత్సాహం వెల్లి విరిసింది. వారిలో ఆత్మవిశ్వాసం, మనొనిబ్బరం పెరిగిందని, కేసీఆర్ గారికి దివ్యంగుల సమాజం ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందన్నారు. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ సర్ చిత్రపటాలకు పాలభిషేకలు నిర్వహిస్తూ కృతజ్ఞతలు తెలుపుతూన్నామన్నరు. దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తం పెన్షన్లు ఇస్తున్నా రాష్ట్రం లేదు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రం లో కూడా దివ్యంగులకు ఇచ్చేది కేవలం రూ. 1000/- మాత్రమే నన్నారు. ఏ రాష్ట్రంలో ఇంత మొత్తం ఇస్తలేరు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేండ్లలో కేసీఆర్ గారు దివ్యాంగుల పింఛన్ కోసం 10 వేల కోట్లకుపైగా వెచ్చించడం దివ్యంగుల సంక్షేమం విషయంలో కేసీఆర్ గారికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. సీఎం కేసీఆర్ గారి తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది దివ్యాంగులు తనకు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ గారి పాలనలో రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమానికి తాను ప్రతినిధిగా ఉండటం గొప్ప అదృష్టమని చెప్పారు. తెలంగాణాలో సీఎం కేసీఆర్ గారి పాలనలో సంక్షేమం విషయంలో ఒక స్వర్ణయుగం అని.. రాష్ట్రంలో తెలంగాణ ప్రగతి ఫలాలు ప్రతీ గడపకూ సంక్షేమ పథకాల రూపంలో అన్ని వర్గాలకు కేసీఆర్ గారు చేరవేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా ఉన్న దివ్యంగులతో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సహపంక్తి భోజనాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యంగుల సంఘాల నాయకులు మున్న, రాజ్యలక్ష్మి, అంధుల ప్రతినిధులు భాస్కర్, మహేందర్, లింగస్వమి తదితరులు పాల్గొన్నారు.

# 14 రోజుల రిమాండ్‌కు అప్సర హత్య కేసు నిందితుడు

(మొదటిపేజీ తరువాయి)

మార్టానికి పంపించారు. శుక్రవారం అరెస్టైన సాయికృష్ణను శనివారం ఉదయం న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. కేసు వివరాలు తెలుసుకున్న జడ్జి... నిందితుడు సాయికృష్ణకు 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం ఆతన్ని చర్లపల్లి జైలుకు అధికారులు తరలించారు. సరూర్‌నగర్‌లో ఉంటున్న సాయికృష్ణ... అదే ప్రాంతంలో అద్దెకు ఉంటున్న అప్సర అనే అమ్మాయితో వివేహేతర సంబంధం పెట్టుకున్నాడు. బంగారు మైసమ్మ ఆలయంలో పూజారిగా ఉంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న సాయికృష్ణతో అప్సరకు గుడిలో పరిచయం ఏర్పడింది. తరచూ అప్సర ఇంటికి వెళ్లి వాళ్ల అమ్మను అక్క అంటూ పిలుస్తూ చనువుగా ఉండేవాడు. ఇది వరకు పెళ్లై ఓ పాపకు తండ్రి అయిన సాయికృష్ణతో అప్సర చాలా ప్రదేశాలకు వెళ్లేది. గోశాలలు, గుడులకు వెళ్లేవాళ్లు. ఈ తిరుగుళ్ల కారణంగా అప్సర ఓసారి గర్భవతి కూడా అయినట్టు తెలిసిన వారు చెబుతున్నారు. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకోవాలని సాయికృష్ణపై అప్సర ఒత్తిడి తీసుకొచ్చిందని సమాచారం. అప్సర నుంచి ఒత్తిడి పెరగడంతో చంపాలని నిర్ణయించుకున్నాడు సాయికృష్ణ. అనుకున్నట్టుగానే శంషాబాద్ ఏరియాకు తీసుకెళ్లి దారుణంగా హతమార్చాడు. కారులో ఆమె రిలాక్స్‌డ్ మూడ్‌లో ఉండగానే కారు కవర్ ఆమె మొహం వేసి ఊపిరి ఆడకుండా చేశాడు. తర్వాత తనతో తీసుకొచ్చిన రాయితో గట్టిగా తలపై మోదాడు. అంతే స్పాట్‌లోనే ఆమె చనిపోయింది. చనిపోయిన అప్సర డెడ్‌బాడీని కారులోనే ఉంచేసి ఇంటికి వచ్చికారు పార్క్ చేశాడు. రెండు రోజుల పాటు డెడ్‌బాడీ ఆ కారులోనే ఉంది. రెండు రోజుల తర్వాత వాసన రావడంతో రాత్రి వేళ కారు తీసుకుని సరూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయం వెనుక నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లాడు.

అక్కడ వినియోగంలేని సెప్టిక్ ట్యాంక్‌లో మృతదేహాన్ని గన్నీ బ్యాగ్‌లో కుక్కి పడేశాడు. దీని తర్వాత రెండు బస్తాల ఉప్పు వేశాడు. ఆమె బ్యాగ్, లగేజీ బ్యాగ్ కాల్చేశాడు. కారును శుభ్రం చేసి సైలెంట్ అయిపోయాడు. తర్వాత రోజు 2 టిప్పర్ల మట్టి తెప్పించాడు. సెప్టిక్ ట్యాంకులో పోయించాడు. రెండు మ్యాన్‌హోల్స్ నుంచి దుర్వాసన రాకుండా జాగ్రత్తపడ్డాడు. మ్యాన్‌హోల్ మూతలు తీసుకొచ్చి మ్యాన్‌హోల్స్‌పై ఉంచి కాంక్రీట్ పోశాడు. ఆ సమీపంలో ఓ బోరు కూడా వేయించాడు. అది చూసిన వారంతా సాయి చేస్తున్నది సామాజిక సేవ అనుకున్నారే తప్ప అనుమానం రాలేదు. ఇప్పుడు అసలు విషయం తెలిసిన తర్వాత షాక్ అయ్యారు. అప్సర ఇంటికి వెళ్లి తన స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్లిందని నమ్మించాడు. తర్వాత ఆమె అదృశ్యమైనట్లు ఆర్‌జీఐఏ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సాంకేతిక ఆధారాలతో ముందుకు వెళ్లిన పోలీసులు ఆమె హత్యకు గురైనట్లు తేల్చారు. ఫిర్యాదులో అప్సరను మేనకోడలిగా చెప్పాడు సాయి. కారులో శంషాబాద్ వరకు తీసుకొ అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్రెండ్స్ కారులో ఎక్కించానని చెప్పాడు. అక్కడే పోలీసులకు చిక్కాడు. కేసు దర్యాప్తులో భాగంగా ఆమె తిరిగిన ఏరియా సిసీటీవి ఫుటేజ్‌లు పరిశీలించిన పోలీసులకు సాయిపై అనుమానం వచ్చింది. ఇద్దరి సెల్‌ఫోన్‌లు ఒకే చోట ఉన్నట్టు గుర్తించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సీసీ ఫుటేజీ చూస్తే అప్సర షాబాద్ రోడ్డు మీదుగా నర్కూడ వైపు వెళ్లినట్లు కనిపించింది. దీంతో ఆయన్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తే అసలు విషయం తెలిసింది.

**మా ఆయన చాలా మంచోడు**

ద అప్సర హత్య కేసులో తన భర్తను కావాలనే ఇరికిచ్చారని సాయికృష్ణ భార్య శ్రావ్య ఆరోపించారు ఆమె మాట్లాడుతూ..'అప్సర హత్య యాక్సిడెంటల్‌గా జరిగి ఉండొచ్చు. ఆ అమ్మాయి టార్చర్ వల్లే ఈ ఘటన జరిగింది. నా భర్త హత్య చేసేంత దుర్మార్గుడు కాదు. అప్సరతో మాట్లాడతాడు కాని రిలేషన్ లేదు. అప్సర గర్భం సాయికృష్ణ వల్ల రాకపోయి ఉండొచ్చు. మా ఇంట్లో పూజకు కూడా అప్సర వచ్చింది. అప్పుడప్పుడు లేట్‌నైట్ వస్తుంటారు, అది పనిలోనే వెళ్తారు' అని చెప్పుకొచ్చింది.'అప్సరను ఓసారి ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు నాతో చెప్పాడు. ఆయన మంచితనం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. ఆయన ఎవరినైనా రిలేషన్‌తోనే పిలుస్తారు. గుడిలో ఫ్రెండ్స్ సమూహం ఉండేది. వారిలో అప్సర కూడా ఉండొచ్చు'అని తెలిపింది. ఇక అప్సర అర్ధరాత్రుళ్లు వస్తుంటే కుటుంబ సభ్యులు ఏం చేస్తున్నారని శ్రావ్య ఆరోపించారు. అప్సరతో కలిసి తిరుగుతుంటే వారి అమ్మ ఏం చేస్తోందని ప్రశ్నించింది. ఓ కూతురున్న వ్యక్తితో అప్సర ఎలా తిరిగింది అంటూ సాయికృష్ణ ఎదురు ప్రశ్నలు సంధించింది.

# సర్వే ఆధారంగా గులాబీ టిక్కెట్లు

(మొదటిపేజీ తరువాయి)

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో పాటు ఎమ్మెల్సీ, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తమ బంధువులకే టికెట్లు కోరుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కానీ వారి సిఫార్సులు లేదా అభ్యర్థనల ఆధారంగా వారి స్థానంలో లేదా ఇతర నియోజకవర్గాల్లో వారికి టిక్కెట్లు ఇవ్వడానికి విముఖంగా ఉన్నట్లు పార్టీ నాయకత్వం స్పష్టం చేసినట్లు సమాచారం. పోచారం శ్రీనివాస్‌రెడ్డి వయస్సు, ఆరోగ్యం వంటి కారణాలతో ఆయన స్థానంలో బాన్సువాడ నుంచి ఇద్దరు కుమారుల్లో ఒకరికి టిక్కెట్ ఇవ్వాలని కోరగా, సీఎం నిరాకరించారని, అంతర్గత సర్వేలు తనకు అనుకూలంగా ఉన్నాయని మళ్లీ పోటీకి సిద్ధం కావాలని కోరారు. ఇక తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఒక సెగ్మెంట్ నుంచి తన కుమారుడు టి.సాయి కిరణ్ యాదవ్‌కు టికెట్ ఇవ్వాలని కోరినట్లు సమాచారం. సాయి కిరణ్ 2019లో టీఆర్ఎస్ టిక్కెట్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. సర్వే రిపోర్టుల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని, సిఫార్సులు, అభ్యర్థనల ఆధారంగా కాదని పార్టీ అధిష్టానం స్పష్టం చేసినట్లు సమాచారం. సుఖేందర్ రెడ్డి తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డికి నల్గొండ లేదా మునుగోడు అసెంబ్లీ స్థానం నుండి టిక్కెట్టు కోరుతున్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న తనయుడు జోగు ప్రేమేందర్‌కు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు డి.ప్రశాంత్‌రెడ్డికి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మత్ షిండే తనయుడు హరీష్ షిండేకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. అయితే ఈ బంధుప్రీతికి బీఆర్ఎస్ నో అంటోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. తెరపైకి రిటర్న్ గిఫ్ట్ 2018 తెలంగాణ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ వాడిన 'రిటర్న్ గిఫ్ట్' పదం చాలా పాపులర్ అయింది. మళ్ళీ తెలంగాణలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరో సారి రిటర్న్ గిఫ్ట్ కాన్సెప్ట్ తెరపైకి వచ్చింది. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు తెలంగాణ రాజకీయాల్లో రాజకీయాల్లో వేలు పెడితే కేసీఆర్ మళ్లీ ఆయనకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని భారత రాష్ట్ర సమితి నాయకులు పేర్కొంటున్నారు. 2018 తెలంగాణ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కేసీఆర్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో చంద్రబాబు తెలంగాణలో తెలుగుదేశానికి పట్టున్న ప్రాంతాల్లో ప్రచారం కూడా నిర్వహించారు. తెలుగుదేశం అనుకూల మీడియాలో భారీ ఎత్తున కవరేజ్ కూడా వచ్చింది. ఈ వ్యవహారాలన్నీ కేసీఆర్ కి ఆగ్రహం తెప్పించాయి అందుకే ఎన్నికల అనంతరం జరిగిన విజయోత్సవ వేడుకల్లో కేసీఆర్ చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని ప్రకటించారు. దానికి తగ్గట్లుగానే 2019లో ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కేసీఆర్ సహకరించారు. చంద్రబాబు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాని కలిసి తెలంగాణ ఎన్నికల్లో తాను భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇస్తామని, ఆంధ్రప్రదేశ్ లో కూడా కలిసి పోటీ చేద్దామని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రతిపాదనకు భాజపా అంగీకరిస్తే తెలుగుదేశం, భాజపా మధ్య పొత్తు పొడుస్తుంది. ఇదే నిజమైతే కేసీయార్ మళ్ళీ హర్ట్ అవుతారు. చంద్రబాబుని ఆంధ్రప్రదేశ్ లో మరోసారి ఓడించి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి ప్రయ త్నిస్తారు. ఒకవేళ భాజపా తెలంగాణాలో గెలిచినట్లైతే చంద్రబాబు కేసీఆర్ కి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చినట్లవుతుంది. మరి ఎవరు ఎవరికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచి చూడాల్సిందే !




## తెలంగాణ దృష్టి అంతా ఖమ్మం సభపైనే

(మొదటిపేజీ తరువాయి)

కసితో పనిచేయండి"అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ రోజు ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలింగ్ బూత్ కమిటీల సభ్యులు, ఆపై స్థాయి నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్న ఈ కాన్ఫరెన్స్ లో బండి సంజయ్ మాట్లాడుతూ ఈనెల 15న ఖమ్మంలో లక్ష మందితో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 15న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నారు. ఇది ఖమ్మం జిల్లా కార్యకర్తలకు మంచి అవకాశం. సభకు 5 రోజులే సమయముంది. ప్రతి ఒక్కరూ సీరియస్ గా కష్టపడి కసితో పనిచేయాలి. ఖమ్మం జిల్లాలో అసలు బీజేపీయే లేదని పెద్ద ఎత్తున దుష్ప్రచారం జరుగుతోంది. ఆ జిల్లా నేతలకు బహిరంగ సభ నిర్వహించడం చేతకాదని చాలా మంది సవాల్ విసురుతున్నారు. మీ తరఫున నేను సవాల్ ను స్వీకరించిన. ఇది మనందరికీ ప్రతిష్టాత్మకమైన అంశం. హేళన చేస్తన్న వాళ్లకు గుణపాఠం చెప్పేలా, కనువిప్పు కలిగేలా బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలి. అందులో భాగంగా పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి సభను సక్సెస్ చేయాలి. బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్న నేతలందరికీ కనువిప్పు కావాలి. సభ సక్సెస్ తో ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించాలి. ఖమ్మంలో కాషాయ కార్యకర్తలంతా గల్లా ఎగరేసేలా సభను సక్సెస్ చేయాలి. అభినవ సర్దార్ వల్లభాయి పటేల్ అమిత్ షా ఖమ్మం కార్యకర్తలకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి. తెలంగాణలోని రాజకీయ విశ్లేషకులు, మీడియా అంతా ఖమ్మంలో నిర్వహించబోయే బీజేపీ బహిరంగ సభపై దృష్టిని కేంద్రీకరించారు. ఖమ్మంలో సభ సక్సెస్ కాదు.. ఎట్లా సభ నిర్వహిస్తారో చూద్దామని కొంతమంది అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం బీజేపీ కార్యకర్తలంతా మరింత కసితో పనిచేయాలి. కేసీఆర్ కు, కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేలా సభను సక్సెస్ చేయాలి. తెలంగాణలో చరిత్ర సృష్టించాలి. ఈ బహిరంగ సభ సక్సెస్ తో కేసీఆర్ గుండెల్లో దప్పులు మోగాలి. ఖమ్మం కార్యకర్తలంతా బరిగీసి కొట్లాడతారనే సంకేతాలు ఇచ్చే విధంగా బహిరంగ సభను విజయవంతం చేయాలి.

ఖమ్మంలో బీజేపీ సభ సక్సెస్ అవుతుందా? లేదా? అనే ఉత్కంఠతో చాలామంది ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే తెలంగాణలో బీజేపీ నిర్వహించిన సభలన్నీ సక్సెస్ అయ్యాయి. ఇప్పుడు అందరి దృష్టి ఖమ్మంపై నెలకొంది. కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి, కసితో పనిచేసి సభను సక్సెస్ చేయండి. అందులో భాగంగా మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలి. ఇంటింటికీ తిరిగి బొట్టు పెట్టి సభకు రావాలని ఆహ్వానించండి. ప్రజా, కుల సంఘాలను, వ్యాపారులను సభకు ఆహ్వానించండి. "నేను ఖమ్మం సభకు పోతున్నా... మీరూ వస్తున్నారా?" అంటూ విస్త్రత ప్రచారం నిర్వహించండి.కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఖమ్మం రావడం జిల్లా నాయకులు, కార్యకర్తలకు అందివచ్చిన మంచి అవకాశం. దీనిని సద్వినియోగం చేసుకోండి. ఖమ్మంలో బహిరంగ సభను సక్సెస్ చేస్తే తెలంగాణలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. నిన్న నేను ఖమ్మం వచ్చిన. సభ ఏర్పాట్లపై నిర్వహించిన ప్రిపరేటరీ మీటింగ్ లో కార్యకర్తల జోష్ చూసిన. సభ సక్సెస్ అవుతుందనే నమ్మకం, భరోసా కలిగింది. అదే ఉత్సాహంతో సమిష్టిగా పనిచేసి సభను సక్సెస్ చేయాలని కోరుతున్నా నని అన్నారు.

## పుట్టుక నుంచి చావుదాక... అన్ని ఆలోచిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

సాధ్యం అయ్యిందని హరీశ్ రావు అన్నారు. నాడు 20 ఏళ్లకు ఒక్క మెడికల్ కాలేజీ పెట్టారు.. 9 ఏళ్లలో 21 మెడికల్ కాలేజీలు ప్రారంభించామని అన్నారు. వైద్య విద్య కోసం ఉక్రెయిన్, చైనా వెళ్లాల్సిన పరిస్థితి లేదని అన్నారు. డాక్టర్ల కొరత ఎక్కువగా ఉండే.. నాడు ఎంబిబిఎస్ సీట్లు 2950 ఉంటే నేడు 8340 సీట్లు ఉన్నాయని మంత్రి అన్నారు. పక్కా తెలంగాణలో ఉండి మన బిడ్డలు డాక్టర్ కావొచ్చని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ వాళ్ళు మేమే ఇచ్చినం మెడికల్ కాలేజీలు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక్కో మెడికల్ కాలేజీ మీద తెలంగాణ 500 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఔఓఅ అటానమస్ బాడీ అనుమతి ఇస్తుందన్నారు. జుటా ప్రచారం బీజేపీది అంటూ నిప్పులు చెరిగారు. ఇంత దారుణం ఉండద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మందికి పుట్టిన బిడ్డ మాదే అని ముద్దాడినట్టు ఉంది. 157 మెడికల్ కాలేజీలు ఇస్తే తెలంగాణ కు ఒక్కటి ఇవ్వలేదన్నారు. జూన్ 14 నుండి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం చేయబోతున్నామన్నారు. అడగక ముందే సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. తల్లి బలంగా ఉంటే పుట్టే పుట్టబోయే బిడ్డ బాగుంటదనీ కిట్స్ ఇస్తున్నామని అన్నారు. తల్లి, బిడ్డకు సీఎం కేసీఆర్ కానుక ఇది అని, బిడ్డ కడుపులో పడితే ఇచ్చేది న్యూట్రిషన్ కిట్, బిడ్డ పుడితే కేసీఆర్ కిట్ అంటూ మంత్రి అన్నారు. పుట్టుక నుండి చావు దాకా ప్రజలకు ఏం కావాలో ఆలోచించింది సీఎం కేసీఆర్ మాత్రమే అన్నారు. ఢిల్లీలో అవార్డులు ఇస్తారు, గల్లీలో తిడుతరంటూ మండిపడ్డారు. పని చేసే వారిని ఆశీర్వదించాలని కోరుతున్నా అని మంత్రి హరీశ్ రావు అన్నారు.

## సంపాదకీయం

# బిగ్‌ప్లాన్‌లో బీజేపీ, కాంగ్రెస్

2024 ఎన్నికలకు బీజేపీ బిగ్‌ప్లాన్ సిద్ధం చేసుకుంటోంది. అటు కాంగ్రెస్ విపక్షాలను ఒక్కటి చేసే పనిలో బిజీగా ఉంది. అయితే...బీజేపీ ప్లాన్ కాస్త భారీగా ఉన్నట్టుగానే తెలుస్తోంది. దేశంలోనే అత్యధిక ఎంపీ సీట్‌లు ఉన్న యూపీపై స్పెషల్ ఇంట్రెస్ట్ పెడుతోంది కాషాయ పార్టీ. యూపీలో 80 ఎంపీ స్థానాలున్నాయి. ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకుని అత్యధిక సీట్లు సాధిస్తే బీజేపీకి పట్టు దొరుకుతుంది. అందుకే...ఇక్కడ కుల సమీకరణలపై దృష్టి పెట్టింది. ఓబీసీ ఓటర్లను ఆకట్టుకోవాలని భావిస్తోంది. అందుకు తగ్గ బ్రహ్మాస్త్రం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే ఓబీసీ వర్గానికి చెందిన కీలక నేతలు, ఓటర్లతో ప్రత్యేకంగా చర్చించనుంది. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ వర్గంలో వెనకబడిన వాళ్లకు సంక్షేమ ఫలాలు అందేలా వ్యూహాలు రచించనుంది. వీటితో పాటు ఓబీసీ మోర్చా నేతృత్వంలో “థాంక్యూ మోదీ” కాన్ఫరెన్స్ ఏర్పాటుచేయనుంది. యూపీలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ కాన్ఫరెన్స్ నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. అన్ని జిల్లాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తూ...ఓబీసీ ఓటర్లకు దగ్గరవ్వాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు కార్యకర్తలు. ఓబీసీ వర్గానికి చెందిన డాక్టర్లు, సాధువులు, సైంటిస్ట్‌లు, ఆఫీసర్లు, టీచర్లు..ఇలా అందరితోనూ చర్చలు జరిపి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఓబీసీ కాన్ఫరెన్స్‌లో మోదీ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించడంతో పాటు ఈ వర్గ ప్రజలకు ఉన్న హక్కులపైనా అవగాహన కల్పించనుంది. నీట్ ఎగ్జామ్‌లో ఓబీసీ విద్యార్థులకు 27% రిజర్వేషన్‌లు కల్పిస్తామని హామీ ఇవ్వనుంది. అంతే కాదు. మోదీ కేబినెట్‌లోనూ ఓబీసీ నేతలే ఎక్కువ మంది ఉండేలా జాగ్రత్త పడనుంది. ప్రస్తుత మోదీ కేబినెట్‌లో 35% మంది ఈ వర్గానికి చెందిన వాళ్లే కావడం గమనించాల్సిన విషయం. జూన్ 14 నుంచి 20వ తేదీ వరకూ ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని హైకమాండ్ రెడీ అవుతోంది. కర్ణాటక ఎన్నికల తరవాత బీజేపీ ఆత్మపరిశీలనలో పడింది. అటు ఆర్‌ఎస్‌ఎస్ కూడా బీజేపీకి కీలక సలహాలిచ్చింది. ఫలితంగా..అధిష్ఠానం అప్రమత్తమైం ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలని చూస్తోంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బీజేపీకి కీలక సలహా ఇచ్చింది. “ఆత్మపరిశీలన” చేసుకోండి అని సూచించింది. అంతే కాదు. లోకల్‌గా క్యాడర్ పెంచుకోకుండా ఏ రాష్ట్రంలోనైనా గెలవడం కష్టమేనని తేల్చి చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మా, హిందుత్వ రాజకీయాలు అన్ని చోట్లా పని చేయవని స్పష్టం చేసింది. ఎన్నికల్లో గెలవడానికి ఇవి మాత్రమే సరిపోవని వెల్లడించింది. ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరాన్నీ గుర్తు చేసింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించడానికి గల కారణాలనూ ప్రస్తావించింది ఆర్‌ఎస్‌ఎస్ .కర్ణాటకలో బీజేపీ జాతీయ రాజకీయాల గురించి పదేపదే ప్రస్తావించిందని చెప్పిన ఆర్‌ఎస్‌ఎస్..కాంగ్రెస్ పూర్తిగా స్థానిక సమస్యలపై దృష్టి పెట్టిందని వివరించింది. కాంగ్రెస్ ఘన విజయం సాధించడానికి ఇదే కారణమని తెలిపింది. ఇక్కడ కుల రాజకీయాలతో ఓట్లు రాబట్టుకోవాలని చూశారని...కానీ కర్ణాటక ఓటర్లు దాన్ని పెద్దగా పట్టించుకోలేదని స్పష్టం చేసింది సంఘ్. మరో వైపు కాంగ్రెస్ సీనియర్ నేత,స్టార్ క్యాంపెయినర్ ప్రియాంక గాంధీ 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నారు. విశ్వసనీయ వర్గాలు ఇదే విషయం చెబుతున్నాయి. సీనియర్ నేతలంతా సమావేశమయ్యాక...హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సోనియా గాంధీ ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి బదులుగా...ఆమె విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నారట. దేశవ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్‌గా ఆమె ప్రచారం చేస్తారట. కేవలం యూపీలో ప్రచారానికి పరిమితం కాకుండా..రాజ్యసభలోనూ ఆమె ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఆమెకు హైకమాండ్ అవకాశం కట్టబెడతారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని ఓ రాజ్యసభ ఎంపీ రాజీనామా చేయడం వల్ల ఆ సీటుని భర్తీ చేసేందుకు ప్రియాంక గాంధీకి అవకాశమివ్వనుంది అధిష్ఠానం. ఎన్నికల్లో పోటీ చేస్తే..ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం సాధ్యం కాదని భావిస్తోంది హైకమాండ్. అయితే..కొందరు నేతలు మాత్రం “ప్రియాంక గాంధీ పోటీ చేస్తే బాగుంటుంది” అన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్టు సమాచారం. యూపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచీ ఆమె తప్పుకుంటారని మరో సమాచారం. కాంగ్రెస్‌కి గెలిచే అవకాశం ఉన్న రాష్ట్రాల్లో ఆమె భారీ ఎత్తున ప్రచారం చేయనున్నారు. అమేథీ నియోజకవర్గంపై ఏ మాత్రం ఇంట్రెస్ట్ చూపించడం లేదు కాంగ్రెస్. అంతే కాదు. అసలు అక్కడ ఏ అభ్యర్థినీ నిలబెట్టకూడదని నిర్ణయం తీసుకున్నట్టు కూడా తెలుస్తోంది. ప్రధాని అభ్యర్థిని ప్రకటించకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. అలా అయితే...మిత్రపక్షాలకూ ఎలాంటి ఇబ్బంది ఉండదని కొందరు సలహా ఇచ్చారట. చాలా రోజులుగా ప్రియాంక గాంధీ తన క్యాంపెయినింగ్ స్టైల్ మార్చేశారు. గతంలో కన్నా చాలా వాడిగా విమర్శలు చేస్తున్నారు. మోదీ సర్కార్‌పై మండి పడుతున్నారు. గతేడాది జరిగిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ విజయం వెనక ఉన్నది ప్రియాంక గాంధీయే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కీలక నేతలందరితోనూ కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజల్ని ఆకట్టుకున్నారు. బీజేపీ నేతలు పదేపదే “పరివార రాజకీయాలు” అని విమర్శిస్తున్నా...అందుకు తగ్గ కౌంటర్ ఇస్తూ వస్తున్నారు ప్రియాంక గాంధీ. ముఖ్యంగా ప్రధాని మోదీని టార్గెట్ చేసుకుని గట్టిగానే బదులు చెబుతున్నారు. ఆమెకు తోడు రాహుల్ గాంధీ కూడా స్వరం మార్చారు. “తగ్గేదే లేదు” అనే స్థాయిలో మోదీ సర్కార్‌పై విరుచుకు పడుతున్నారు.

## ధరణి పోర్టల్ పై

# సీఎం మాటలు పచ్చి అబద్ధాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆపేస్తారని, అప్పుడు రైతుబంధు,రైతుబీమా రాదంటూ అబద్ధాలను అందంగా వర్ణిస్తున్నాడు. వాస్తవానికి ధరణి పేరు చెప్పి పేదల భూములను మళ్లీ దొరలపరం జేస్తున్నాడు. వేల ఎకరాలను కావాల్సిన వాళ్లకు కట్టబెడుతున్నాడు. రైతుబంధు, రైతుబీమా పథకాలు మొదలైన రెండేండ్ల తర్వాత ధరణి వచ్చింది. మరి ఆ రెండేండ్లు రైతుబంధు, రైతుబీమా ప్రజలకు అందలేదా? తెలంగాణలో సగం గ్రామీణ కుటుంబాలకు భూమే లేకపోగా, భూమి ఉన్న వారిది గుంటకో సమస్య. ధరణి రాకముందు గ్రామంలో 10 సమస్యలుంటే ఇప్పుడవి 150 అయినయి. 2014 కంటే ఈ 9 ఏళ్లలోనే కేసీఆర్ తెచ్చిన ధరణి పుణ్యాన భూ సమస్యలు వెయ్యి రెట్లు పెరిగాయి. గత ప్రభుత్వాలు ఇచ్చిన పట్టా పాసుబుక్కులకు కలర్లు మార్చి ఇచ్చారు తప్పితే ధరణితో కొత్తగా ఒరిగిందేమి లేదు. పైగా పక్కా పారదర్శకంగా ఉన్న రైతుల భూములను వివాదస్పద జాబితాలోకి నెట్టివేశారు. వందేళ్ల నుంచి సాగు చేసుకుంటున్నభూములపై హక్కులు లేవని.. అవి వివాదాస్పద భూములని కొత్త రికార్డులు తెచ్చారు. ప్రతీ సోమవారం జిల్లాల కలెక్టరేట్లలో జరిగి ప్రజావాణికి వచ్చే సమస్యల్లో 90 శాతం ధరణి సమస్యలే ఉంటున్నాయ షర్మిల అన్నారు.. ధరణి సర్వర్ భద్రత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ ప్రైవేటు కంపెనీ చేతిలో పెట్టారు. ధరణి డీపీఆర్ ఎవరు రెడీ చేశారు? ఎక్కడుంది? దేనీ ఆధారంగా చేశారో ఇప్పటి వరకు బయటపెట్టలేదు. 50 రకాల భూ సమస్యలపై 20 లక్షల మంది రైతులు అర్జీలు పెట్టుకుంటే.. పరిష్కరించే దిక్కు లేదు. స్వయంగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసినా పట్టింపు లేదు. 20 రకాల సమస్యలు ఉన్నాయని 2 లక్షల మంది కోర్టు మెట్లు ఎక్కినా ధరణిలో లోపాలు లేవని కేసీఆర్ గారు చెప్పడం హాస్యాస్పదం.సీఎం సొంత జిల్లాల్లోనే ధరణి కష్టాలు అధికంధరణి పనితీరుపై రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేస్తే.. ఒక్క సీఎం సొంత జిల్లాలోనే 35 శాతం సర్వే నంబర్లు గల్లంతైనట్లు తేలింది. సిద్దిపేట జిల్లాలో 62,193మంది రైతులు తమ భూములు తారుమారయ్యాయని అర్జీలు పెట్టుకున్నా పరిష్కారం చూపలేదు. ఈ లెక్కన రాష్ట్రంలో దాదాపు 15 లక్షల సర్వే నెంబర్లు మిస్ అయినట్లు అంచనా! కొన్ని గ్రామాల వివరాలే ధరణిలో కనిపించడం లేదు. భూ సమస్యలపై మండలాల అధికారాలను కత్తిరించి జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. ఒకప్పుడు 9000 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించబడిన రికార్డులను ఆ తర్వాత 400 మండలాలకు కుదించారు. మండల కేంద్రం కనీసం ప్రజలకు సమీపంలో ఉండేది. తమ సమస్యలను పరిష్కరించుకోవడం తేలిగ్గా ఉండేది. కేసీఆర్ ఇప్పుడు ఆ వ్యవస్థను కూడా రద్దు చేశాడు. ఒక జిల్లాలో 60 మండలాల రెవెన్యూ అధికారులు చేసిన పనిని ఇప్పుడు కలెక్టరు ఒక్కడే చేయాలి. ఇది రెవెన్యూ నియంతృత్వానికి దారి తీస్తున్నది. కలెక్టర్ ఎవరికీ దొరకడు. సామాన్యుల మొర ఆలకించేవారుండరు. మీసేవా కేంద్రాల్లో వందలాది దరఖాస్తులు పెట్టుకోవడం, దరఖాస్తు పెట్టిన ప్రతిసారి వెయ్యి రూపాయలు చెల్లించుకోవడం, ఆ దరఖాస్తులకు నెలల తరబడి ఎలాంటి సమాధానం రాకపోవడం, రైతులు ఆఫీసుల చుట్టూ తిరగడం పరిపాటిగా మారింది.ధరణి తెచ్చిన తిప్పల వల్ల కొందరు అయినోళ్లను చంపుతుండగా, మరికొందరు చావోరేవో అంటూ ఆఫీసర్లను, కబ్జాదార్లను చంపేందుకూ వెనకాడటం లేదు. తహసీల్దార్ ఆఫీసులకు, ఆర్డీవో ఆఫీసులకు పెట్రోల్ డబ్బాలతో వెళ్తున్నారని షర్మిల అన్నారు.

ఆస్తి గొడవలు, గెట్ల పంచాయతీలు, అమ్మకాలు, కొనుగోళ్ల తాలూకు మ్యూటేషన్, పట్టా ఇబ్బందులు హత్యలకు, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. గత మూడేండ్లలో వేల సంఖ్యలో ఇలాంటి ఘటనలు జరిగాయి.ఒక ధరణి 50 రకాల తప్పులుధరణి పోర్టల్ లో భూ వివరాల నమోదు తప్పులతడకగా మారింది. భూములు కొనుగోలు చేసిన వారి పేర్లు కాకుండా పాత పేర్లే కనిపిస్తుండటంతో.. కొన్నవారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీనిని సవరించేందుకు తమరు ఆప్షన్ కూడా ఇవ్వలేదు. ధరణిలో స్లాట్ బుక్ చేసుకుని, రద్దు చేసుకుంటే ఆ సొమ్ము వెనక్కి రావడం లేదు. ప్రజల సొమ్ముతో తమ ఖజానా నింపుకుంటున్నారు తప్పితే.. తిరిగి చెల్లించాలన్న సోయి లేదు. రెండేండ్లు గడిచినా.. ఆ సొమ్ము వెనక్కి రాకపోవడంతో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ధరణిలో భూసమస్యల పరిష్కారానికి తమరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. మీరు హామీ ఇచ్చి ఆరు నెలలు దాటినా నేటికీ అతీగతీ లేదు. ధరణిలో లోపాలను సవరించేందుకు మీరు ఐఏఎస్ అధికారులకు కూడా అవకాశం ఇవ్వకపోవడం సిగ్గుచేటు. భూ రికార్డుల ప్రక్షాళనలో వేల ఎకరాల పట్టా, వ్యవసాయ భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. వ్యవసాయ భూములను ఇండ్ల స్థలాలుగా, పట్టా భూములను అటవీ, ప్రభుత్వ భూములుగా నమోదు చేశారు. దీంతో భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయలేదు. సర్వే నంబర్‌లో కొంతభాగం నిషేధిత జాబితాకు చెందిన భూమి ఉంటే.. ఆ నంబర్ కు చెందిన మొత్తం భూమిని నిషేధిత జాబితాలో చేర్చారు. ధరణికి ముందు ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ జరిగినా... వాటి మ్యుటేషన్‌ను అడ్డుకునే అధికారం తహసీల్దార్‌కు ఉండేది. కానీ, ధరణి వచ్చాక రికార్డులు సరిగ్గా ఉంటే తిరస్కరించడానికి వీల్లేదన్న నిబంధనతో ప్రభుత్వ భూములు, నిషేధిత భూముల మ్యూటేషన్ జరగకుండా అడ్డుకునే అవకాశం పోయింది. అన్యాయంగా మ్యూటేషన్ జరిగిందని, జారీ చేసిన పాస్‌పుస్తకం రద్దు చేయాలని ఎవరైనా ఆర్డీవోకు, జాయింట్ కలెక్టర్‌కు గతంలో నివేదించే అవకాశం ఉండగా... ధరణిలో ఆ అవకాశమే లేదు. అభ్యంతరాలుంటే కోర్టులో సవాల్ చేసుకోవాల్సిన పరిస్థితి. తద్వారా రైతులు తమ సొంత పనులు వదులుకొని, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. వారసత్వంగా సంక్రమించిన భూమిని ఆస్తిదారు కుమారులు, ఇతర కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా విక్రయించడానికి వీల్లేదు. అయితే ధరణిలో ఇవేమీ పట్టించుకోకుండా ఎవరి పేరు మీద ఆస్తి ఉంటే... కుటుంబసభ్యుల అనుమతి లేకుండానే విక్రయించుకోవడానికి అవకాశం ఉంది. ధరణి సమస్యల పరిష్కారానికి కొత్త మాడ్యూల్ తీసుకొస్తున్నట్లు చెప్పిన మీ ప్రభుత్వం.. ఒక్కో సమస్యకు రూ.1000 చొప్పున వసూలు చేసి, చేతులు దులుపేసుకుంది. ఇలా రెండున్నర లక్షల మంది రైతుల వద్ద ఫీజులు వసూలు చేశారు తప్పితే పరిష్కారం చూపలేదు. 14 లక్షల ఎకరాల లావణ్య పట్టా భూములను ప్రభుత్వం పెండింగ్ లో పెట్టింది. ధరణి పోర్టల్ పట్టాలకు హద్దులు లేవు. సర్వేతోపాటు మ్యాపులు లేవు, సర్వేయర్స్ లేరు, డిజైన్ చేసే అధికారులు లేరు, సమస్యలపై దరఖాస్తులు తీసుకునే వారు కూడా లేరు.ధరణి వెబ్ సైట్ లో లక్షలాది సర్వే నంబర్లు కనిపించకుండా పోయాయి. దీంతో రైతులు మీ సేవా కేంద్రాలు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఇలా ధరణి తిప్పలు చెప్పుకుంటూ పోతే రాస్తే రామయణం,వింటే మహాభారతం అంత ఉంటుందని షర్మిల అన్నారు. డిజైన్ చేసే అధికారులు లేరు, సమస్యలపై దరఖాస్తులు తీసుకునే వారు కూడా లేరు.ధరణి వెబ్ సైట్ లో లక్షలాది సర్వే నంబర్లు కనిపించకుండా పోయాయి. దీంతో రైతులు మీ సేవా కేంద్రాలు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఇలా ధరణి తిప్పలు చెప్పుకుంటూ పోతే రాస్తే రామయణం,వింటే మహాభారతం అంత ఉంటుందని షర్మిల అన్నారు.

# బీజేపీకి చేరికల తంటా

(మొదటిపేజీ తరువాయి)

చేరిన నాటి నుంచీ ఈటలకు పార్టీలో ఉక్కపోత మొదలైందన్న వార్తలు వెలువడుతూనే ఉన్నాయి. అయినా సర్దుకుంటూ, సరిపెట్టుకుంటూ వచ్చిన ఈటలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో మాత్రం సమన్వయం కుదరడం లేదని అంటున్నారు. ఈ తరుణంలోనే బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున వలసలు అంటూ వార్తలు వస్తున్నాయి. తెరాస నుంచి బహిష్కృతులైనప్పటి నుంచీ కమలం గూటిగా, హస్తం గూటికా అని తేల్చుకోలేక సతమతమౌతూ వస్తున్న పొంగులేటి శ్రీనివాసులరెడ్డి, జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఖరారైపోయిందివారలా ఖరారు చేసుకోవడానికి కొద్ది రోజుల ముందు ఈటల వారితో రహస్య భేటీ కావడం.. ఆ భేటీ తరువాత ఈటల స్వయంగా పొంగులేటి, జూపల్లిలు బీజేపీలో చేరే అవకాశం లేదని ప్రకటించడం, అంతటితో ఊరుకోకుండా వారే తనకు బ్రెయిన్ వాష్ చేశారని చెప్పడంతో ఈటల కూడా జంపై పోతారా అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమయ్యాయి. అసలు ఈటల తెరాస నుంచి బయటకు వచ్చేసిన తరువాత.. ఆయనంతట ఆయన రాలేదనుకోండి.. కేసీఆర్ బయటకు పంపారు అది వేరే విషయం. అయితే అప్పట్లో ఆయన కాంగ్రెస్ ను కాదని బీజేపీలో చేరడమే అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వామపక్ష భావజాలం ఉన్న ఈటల రాజేందర్ కాషాయ శిబిరంలో ఇమడగలరా అన్న అనుమానాలు అప్పట్లోనే వ్యక్త మయ్యాయి. సరే ఆయన బీజేపీలో చేరడమే కాదు.. తన రాజీనామాతో ఖాళీ అయిన హుజూరాబాద్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా రంగంలో నిలిచి భారీ మెజారిటీతో గెలిచారు.అయితే ఆ విజయం పూర్తిగా ఈటల వ్యక్తిగత విజయంగా అప్పట్లో పరిశీలకులు అభివర్ణించారు. అయితే ఎలా గెలిచినా ఆ స్థానం బీజేపీ ఖాతాలోనే పడింది అది వేరే సంగతి. ఆ విజయంతో రాష్ట్రంలో ఈటల ఎంత ప్రభావం చూపగలరో బీజేపీ హై కమాండ్ కు బాగా అర్థమైంది. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో ఆయనకు పొసగకపోయినా.. విభేదాలు పలుమార్లు రచ్చకెక్కినా.. ఈటల ప్రాధాన్యత బీజేపీల ఇసుమంతైనా తగ్గలేదు. అయితే అప్పటి నుంచీ కూడా బండి, ఈటల మధ్య సమన్వయం కుదిర్చే విషయంలో బీజేపీ హై క మాండ్ మల్లగుల్లాలు పడుతూనే ఉంది.బండి సంజయ్ ను మార్చాల్సిందేనని బయట నుంచి వచ్చి పార్టీలో చేరిన నేతలు గట్టిగా పట్టుబడుతుండటంతో బీజేపీ అగ్రనాయత్వం దిక్కు తోచని స్థితిలో ఉంది. ఎవరిపైనైనా చర్య తీసుకుంటే.. కర్నాటక ఎన్నికల ముందు రాలినట్లు తెలంగాణ కమలంలో కూడా చాలా రేకలు రాలిపోతాయన్న భయం వారిని పట్టి పీడిస్తోంది. అందుకే మరోసారి ఈటల రాజేందర్ ను ఢిల్లీకి పిలిపించుకుంది. మరి ఈ సారి ఈటలను ఎలా సముదాయిస్తారో చూడాల్సి ఉంది. మొత్తం మీద గెలుపు ధీమా బీజేపీలో సన్నగిల్లిందనడానికి ఇటీవలి పరిణామాలు తార్కానంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# రైతులకు అండగా కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

ఏడాదికి ఎరువుల రాయితీ 500 శాతం పెరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 20 లక్షల కోట్లు రుణ వితరణ లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. వ్యవసాయానికి అన్ని ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తూనే.. పంటలు నష్టపోతే బీమా ఉండేలా కేంద్రం చర్యలు తీసుకుందన్నారు. ఒకప్పుడు పంటనష్టం 50 శాతం జరిగితేనే పరిహారం వచ్చేది.. ఇప్పుడు 33 శాతం నష్టం జరిగినా పరిహారం వచ్చేలా కేంద్రం చర్యలు తీసుకుందన్నారు. ఈ-నామ్? మార్కెట్లు 1260 బాగా నడుస్తున్నాయి. మత్స్య పరిశ్రమకోసం ప్రత్యేకంగా మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి కేంద్రం పెద్ద ఎత్తున చేపల ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నది. దేశ అవసరాలకు మించి ఉత్పత్తి చేసి, మిగతాది ఎగుమతి చేస్తున్నామన్నారు. తాజాగా పెంచిన ఎంఎస్పీ రేట్లు.. ఈ ఖరీఫ్? నుంచే అమల్లోకి వస్తాయన్నారు. పెంచిన ఎంఎస్పీ.. 2014 నుంచి చూస్తే.. ఒక్కో వ్యవసాయ ఉత్పత్తి మీద 60 నుంచి 80 శాతం పెరుగుదల ఉన్నదని తెలిపారు. ఎరువుల సబ్సిడీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తున్నదని తెలిపారు.తెలంగాణలో 39 లక్షల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్? యోజన ద్వారా ఏటా 6 వేలు ఇస్తున్నామన్నారు. 6300 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించామని.. దేశవ్యాప్తంగా అమలవుతున్న పంటబీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయని కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. సించాయ్?యోజన కింద చిన్న చిన్న సాగునీటి ప్రాజెక్టులను?పూర్తి చేయడం కోసం కేంద్రం కృషి చేస్తుందని.. దీని కింద తెలంగాణలో 11 ప్రాజెక్టులను గుర్తించి, వాటిని పూర్తి చేయడం కోసం ఇప్పటి వరకు 1248 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణలో దాదాపు 23,948 కోట్ల రూపాయాలతో ఎల్?సీడీసీ ద్వారా గొర్రెల పెంపకం, ఇతర వ్యవసాయ కార్యక్రమాలకు రుణాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆయిల్ పామ్ మిషన్?కింద తెలంగాణకు రూ.214 కోట్లు మంజూరు చేశామన్నారు. పెద్ద ఎత్తున పాడిపరిశ్రమను, మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తున్నామని.. ఒక్క ఎరువుల మీద 27 వేల కోట్ల రూపాయల సబ్సిడీ తెలంగాణ రైతులకు కేంద్రం అందజేసిందన్నారు.మోడీ ప్రభుత్వం రాక ముందు విపరీతమైన ఎరువుల కొరత ఉండేదని.. వాటికోసం రైతులు గుండెపోటుతో మరణించిన సంఘటనలున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ‘భారత్? బ్రాండ్’? పేరుతో యూరియా ప్రవేశపెట్టబోతున్నామని.. నానో యూరియా కోసం 8 ప్లాంట్లలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణలో ఈఅఎ ద్వారా ధాన్యం సేకరణకు కేంద్రం ఒకప్పుడు రూ.3,307 కోట్లు ఖర్చు చేస్తే ఇప్పుడు రూ.26,307 కోట్లు వెచ్చిస్తోందన్నారు. రూ.33 కిలో ఉన్న బియ్యంను ఉచితంగా 84 కోట్ల పేదలకు కేంద్రం ఉచితంగా ఇస్తున్నదన్నారు. పండించడానికి సబ్సిడీ, కొనుగోళ్లలో ఎంఎస్పీ, పేదలకు ఉచితంగా ఇస్తున్నదని తెలిపారు. కేంద్ర పెద్దలను అనేక సార్లు అభ్యర్థించి రాష్ట్రానికి టెక్స్‌టైల్ పార్కును తెస్తే.. రాష్ట్ర సర్కారు నుంచి స్పందన లేదంటూ కిషన్ రెడ్డి విమర్శించారు.

# బస్సు దగ్ధం

ఖమ్మం - ప్రభాత సూర్యుడు

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ప్రైవేటు స్కూల్ బస్సు ప్రమాదానికి పూర్తిగా దగ్ధమైంది నేలకొండపల్లికి కోదాడ సంబంధించిన తేజ టాలెంట్ స్కూల్ బస్సు ఒకటి చేరుకుంది అయితే ఇది వివాహ నిమిత్తం చేరుకొని ఉండవచ్చని భావిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం బస్సులో అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధం అయ్యింది.

# న్యాయవాది రవీందర్ రెడ్డి మరణం పట్ల మంత్రి వేములగ్ధాంతి

## రవీందర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ప్రముఖ న్యాయవాది పొద్దుటూరి రవీందర్ రెడ్డి ఆకస్మిక మరణం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొంపల్లిలో ఆయన పార్థివదేహానికి మంత్రి నివాళులు అర్పించి,అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తన కుటుంబ దగ్గరి ఆత్మీయులు అడ్వొకేట్ పొద్దుటూరి రవీందర్ రెడ్డి (ఖఖ) మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ఓదార్చారు.

# గోల్కొండ బోనాల ఉత్సవాల నిర్వహణకు 10 లక్షల మంజూరు

**- మంత్రి తలసాని**



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు: ఈ నెల 22 నుండి ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం నాడు గోల్కొండ కోట వద్ద సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గోల్కొండ బోనాల ఉత్సవాల నిర్వహణకు 10 లక్షల మంజూరు చేసాం. మన సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహిస్తాం. గోల్కొండ బోనాలకు ఎంతో ప్రత్యేక విశిష్టత ఉంది... దేశ విదేశాల నుండి వస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో నామమాత్రంగా బోనాల ఉత్సవాలను నిర్వహిం చారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నాం. బస్తీలలోని ఆలయాలకు ఆర్థిక సహాయం తెలంగాణ ప్రభుత్వం అందిస్తోంది. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు.

# సారపాకలో దారుణ హత్య



భద్రాద్రి - ప్రభాత సూర్యుడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని -మసీదు రోడ్ లో తన నివాసం లో ఉంటున్నఎస్ డి జాఫర్ (రఫీ)(38)ని అతని ఇంట్లోనే దారుణంగా హత్య చేసారు. మృతుడు ఐటీసీ కర్మాగారంలో క్యాజువల్ ఉద్యోగం చేస్తున్నాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సూర్యాపేటకు పర్యాటక శోభ

**- షికారు బోటును ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి**
**- అంతర్జాతీయ పర్యాటక కేంద్రానికి అడుగులు**

సూర్యాపేట - ప్రభాత సూర్యుడు: సూర్యాపేటకు పర్యాటకశోభ సంతరించుకుంది. మినీ ట్యాన్క్ బండ్ గా రూపాంతరం చెందిన సద్దుల చెరువులో.. షికారు బోటును రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. సద్దుల చెరువును అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందడానికి తొలి అడుగు పడ్డట్లయింది. శుభకార్యాలు జరుపు కునేందుకు వీలుగా త్వరలో మినీ కృయిజ్ షిప్, ఫైబర్ జెట్ లను ఏర్పాటు చేసునున్నట్లు మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు.

# మెడికో సైఫ్ యేడాది పాటు సస్పెన్షన్

వరంగల్ - ప్రభాతసూర్యుడు : మెడికో ప్రీతి ఆత్మహత్య కేసులో నిందితుడుగా ఉన్న సీనియర్ వైద్య విద్యార్థి ఎంఏ సైఫ్ కెఎంసీ నుంచి యేడాది పాటు సస్పెన్షన్ క గురయ్యాడు. కాకతీయ మెడికల్ కాలేజీ లో అనస్థీషియాలజీలో ఖఉ సెకండియర్ స్టూడెంట్ సైఫ్. గత మార్చి 4 నుంచి ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ఉత్తర్వులు జారీ చేసారు. సంవత్సర కాలంలో సైఫ్ కు అకడమిక్స్, థియరీ ప్రాక్టికల్ క్లాసులు, లైబ్రరీ లేదా హాస్టల్ కు అనుమతి లేదని పేర్కొన్నారు. యాంటీ ర్యాగింగ్ కమిటీ సిఫారసుల మేరకు సైఫ్ ను సంవత్సరం పాటు సస్పెండ్ చేసినట్లు ప్రిన్సిపల్ ప్రకటించారు.

# ఎయిర్ పోర్టులో యువతి ఆత్మహత్యాయత్నం



శంషాబాద్ - ప్రభాత సూర్యుడు: శంషాబాద్ ఎయిర్పోర్ట్ వద్ద ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం అర్ధరాత్రి కలకలం సృష్టించింది. ఎయిర్పోర్ట్ టెర్మినల్ పై నుండి కిందకు దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అయితే సమయస్పూర్తితో వ్యవహరించిన ఎయిర్పోర్ట్ సిఐఎస్ఎఫ్ అధికారులతో పాటు ఎయిర్పోర్ట్ రక్షా సిబ్బంది యువతిని కాపాడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆత్మహత్యకు ప్రయత్నించిన యువతి బెంగళూరుకు చెందిన శ్వేత గా సిఐఎస్ఎఫ్ అధికారులు గుర్తించారు. ఇండిగో విమానంలో హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్ళేందుకు గాను గత రాత్రి 11 గంటలకు శ్వేత శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వచ్చింది. అయితే ఏం జరిగిందో తెలియదు గానీ ఉన్నట్టుండి ఎయిర్పోర్ట్ టెర్మినల్ బిల్డింగ్ పై నుండి కిందకు దూకి ఆత్మహత్యకు ప్రయత్నించడం కలకలం రేపింది. ఆత్మహత్యాయత్నానికి ప్రేమ వ్యవహారమే కారణంగా తెలుస్తోంది. కర్నూలు జిల్లా కు చెందిన ఓ యువకుడిని శ్వేత ప్రేమించినట్టు తెలుస్తోంది. అయితే ఇద్దరు ఏర్పోర్ట్ వచ్చినప్పటికీ ఇద్దరి మధ్య ఏదో గొడవ జరగడంతో శ్వేత ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్టు గుర్తించారు. ఈ మేరకు శ్వేతను శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

# అంకితభావంతో విధులను నిర్వహించాలి

- భూపాల్ పల్లి వైద్య కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలి
- మారుమూల ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తోడ్పాటు అందించాలి
- చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తీసుకుని రావాలి
- నూతనంగా కేటాయించిన వైద్య ప్రొఫెసర్లతో చర్చించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి, - ప్రభాత సూర్యుడు
జిల్లాకు కేటాయించిన వైద్య ప్రొఫెసర్లు అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కొరారు. భూపాల్ పల్లి జిల్లాలోని వైద్య కళాశాలకు కేటాయించిన అసిస్టెంట్ అసోసియేషన్ ప్రొఫెసర్లు కలెక్టర్ శనీవారం కలిసి చర్చించారు. నూతనంగా ఎంపికైన వైద్యులను పరిచయం చేసుకున్న కలెక్టర్ వారి అనుభవం, విద్యార్హత, స్పెషలైజెషన్ , తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ భూపాలపల్లి జిల్లా రిమోట్ ఏరియా, బోర్డర్ జిల్లా గా ఉన్నదని ఇక్కడ వసతులు చాలా తక్కువగా ఉంటాయని అయిన మీకు నూతనంగా నిర్మించిన సింగరేణి క్వార్టర్ లో మంచి వసతి ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన విద్యార్థుల కు మంచి నాణ్యమైన వైద్య విద్యను అందించాలని , మీకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటిని సాధ్యమైన వరకు పరిష్కారం చేస్తామని తెలిపారు. భూపాల్ పల్లి జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, విద్యార్థులకు మంచి విద్య అందించాలని, మారు మూల ప్రాంతంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, మన భూపాలపల్లి వైద్య కళాశాల మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజి ప్రిన్సి పాల్ డా.రాజు దేవుడే, డా.నాగార్జున రెడ్డి, డా.తిరుపతి, ఇతర వైద్యులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా, ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలి**

జిల్లాలో జూన్ 11న నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లను చేసి సజావుగా అభ్యర్థులకు ఇబ్బంది కలుగకుండా నిర్వహించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనీవారం మున్సిపల్ సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా జూన్ 11న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని, చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 2369 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోని అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్ లో ఫ్యాన్లు తిరిగే విధంగా, సరైన బల్లలు, లైటింగ్ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, రూట్ అధికారులు పరీక్షా మెటీరియల్ ను స్ట్రాంగ్ రూం నుండి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, పరీక్ష అనంతరం కలెక్టరేట్ లోని రిసెప్షన్ సెంటర్ లో టి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అంద జేయాలని ఆదేశించారు. సీటింగ్ అరేంజ్మెంట్స్, రూం వారీగా హాల్ టికెట్స్ వివరాలను అభ్యర్థులకు కనబడే విధంగా ప్రదర్శించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉదయం 8-30 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి ప్రవేశం కల్పించాలని, 10.15 నిమిషాల తర్వాత అనుమతి ఉండదని, అభ్యర్థుల హాల్ టికెట్లో ఫోటో ముద్రన కాకపోయినా చో , ముద్రణ సరిగా లేకపోయినా అభ్యర్థులు గెజిటెడ్ అధికారి అట్టేస్టేడ్ చేయించి 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్ లు చూపించి పరీక్షా కేంద్రంలోకి వెళ్లే విధంగా చూడాలని, పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదనీ తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ లో పేర్కొనబడిన సూచనలు క్షుణ్ణంగా పరిశీలించుకుని కేంద్రానికి హాజరు కావాల్సిందిగా తెలుపనైనది. పరీక్షకు ముందు బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేసీ, టి.ఎస్.పి.ఎస్.సి. నియమ, నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఆర్.డి.ఓ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్స్, చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్ అధికారులు, కలెక్టరేట్ ఏవో మహేష్ రెవెన్యూశాఖ తదితరులు పాల్గొన్నారు.

# 65 మంత్రి చెతిపై కేసీఆర్ పేరు పచ్చ బొట్టు



హైదరాబాద్- ప్రభాత సూర్యుడు
గుండెల్లో గూడు కట్టుకున్న కేసీఆర్ పై అభిమానం చేతిపై చేరి శాశ్వతమైన క్షణం ముఖ్యమంత్రి కేసీఆర్ పై కృతజ్ఞతతో మంత్రి సత్యవతి రాథోడ్ చేతిపై కేసీఆర్ పేరు పచ్చ బొట్టు వేయించుకున్నారు. గిరిజన యోధుడు కొమురం భీమ్ సహచరుని వారసులతో పచ్చబొట్టు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవంలో భాగంగా రాష్ట్ర గిరిజన, స్త్రీ -శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ బంజారహిల్స్ లోని రోడ్ నెం10 బంజారా భవన్, లో గిరిజన సంస్కృతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆదివాసి,బంజారా సాంస్కృతిక కార్యక్రమాలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆదివాసీ బంజారాలు సిద్ధం చేసిన వివిధ రకాల ఉత్పత్తులు, ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను మంత్రి సందర్శించారు. ఆకట్టుకున్న గిరిజన సాంస్కృతిక కార్యముక్రమాలుగిరిజన స్టాల్స్ ను సందర్శిస్తున్న మంత్రి కి అక్కడ స్టాల్స్ నిర్వాహకులు వాటి ప్రత్యేకతలను వివరిచారు. అదే సమయంలో పచ్చబొట్టు స్టాల్ కనిపించడంతో మంత్రి సత్యవతి రాథోడ్ గారు తన చేతిపై ముఖ్యమంత్రి కేసీఆర్ పేరును పచ్చబొట్టు వేయాలని సూచించారు. నిర్వాకులు పచ్చబొట్టు నొప్పితో కూడినది అని చెప్పినా మంత్రి కేసీఆర్ పేరును వేయాలి అని వారికి తెలిపారు. నొప్పిని భరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు పచ్చబొట్టుగా వేయించుకున్నారు. కొమురం భీమ్ సహచరుడు వెద్మ రాము కోడలు రాంబాయి మంత్రి కి పచ్చబొట్టు వేశారని తెలుసుకుని మంత్రి ఆనందించారు. పచ్చబొట్టు వేసినందుకు నగదు బహుమానం అందించారు. అంతరించిపోతున్న గిరిజన సాంస్కృతులను ప్రోత్సాహించాలని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన సంక్షేమానికి పెద్ద పీట వేశారని మంత్రి స్పష్టం చేశారు. గిరిజన అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని మంత్రి పేర్కొన్నారు.

## నూతన గృహప్రవేశం చేసిన ఎమ్మెల్సీ తోట..

మండపేట- ప్రభాత సూర్యుడు



ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండపేటలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. మండపేట నియోజక వర్గ ప్రజలకు 24 /7 అందుబాటులో ఉండాలన్న ఏకైక సంకల్పంతో ఆయన మండపేట పట్టణంలో సొంత ఇంటిని కొనుగోలు చేశారు. పట్టణంలోని విజయలక్ష్మి నగర్ లో ఉన్న వైఎస్సార్సీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సుధా తిరుమల మెడోస్ అపార్ట్ మెంటులో ఓ ప్లాటును కొనుగోలు చేశారు. శుక్రవారం రాత్రి తోట సతీమణి సూర్యకుమారి, తనయుడు పృథ్వీరాజ్ లు సొంత గృహంలోకి అడుగు పెట్టి పాలు పొంగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హైదరాబాద్ లో వివాహానికి హాజరవ్వడంతో ఆయన భార్య, కుమారుడు కొత్త ఇంటిలోకి ప్రవేశించి పూజలు నిర్వహించారు. తోట మండపేటలోనే మకాం ఉంటున్నారని తెలియడంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. వారంలో ఎక్కువ రోజులు మండపేటలో గడుపుతున్నప్పటికీ పార్టీ కేడర్ లో కొంత మేర స్థానికంగా లేరన్న నిరుత్సాహం కనిపించేది. తోట త్రిమూర్తులు స్థానికంగా సొంత ఇల్లు ఏర్పాటు చేసుకుని ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియడంతో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నిర్మాత బెల్లంకొండ సురేష్ కారులో దొంగతనం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : సినీ నిర్మాత బెల్లంకొండ సురేష్ కారులో చోరీ జరిగింది. ఆగంతకుడు కారు అద్ద పగులగొట్టి కొంత నగదు, ఖరీదైన మద్యం సీసాలను ఎత్తుకెళ్లాడు.. జూబ్లీహిల్స్ పోలీసుల వివరాల ప్రకారం... జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీలోని బెల్లంకొండ సురేష్ అలియాస్ సురేంద్ర చౌదరికి సాయిగణేష్ ప్రొడక్షన్స్ పేరుతో కార్యాలయం ఉంది. గురువారం మధ్యాహ్నం సురేష్కు చెందిన బెంజి కారును కార్యాలయం ముందు నిలిపారు. శుక్రవారం ఉదయం చూడగా కారు ఎడమవైపు వెనుక సీటువద్ద అద్దం పగిలి ఉంది. లోపల ఉంచిన రూ.50వేల నగదు, 11 ఖరీదైన మద్యం సీసాలు కనిపించలేదు. ఒక్కో మద్యం సీసా ఖరీదు దాదాపు రూ.28వేలు. ఈ మేరకు కార్యాలయ సిబ్బంది జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పై రాజశేఖర్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఘటనపై సురేష్ సతీమణి పద్మావతి ఫిర్యాదు చేశారని, ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోరమండల్ సేవలు అభినందనీయం

కాకినాడ - ప్రభాత సూర్యుడు : సంకల్ప శుద్ధితో చేసే సేవా కార్యక్రమాలు ఎంతో విలువైనవని ఆ దిశగా కోరమండల్ మహిళా క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని న్యాయవాది శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసి కాలనీలో కోరమాండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ లక్ష్మి మాట్లాడుతూ త్యాగగుణం అన్ని గుణాలలోనూ ఉత్తమమైందని అన్నారు. పరులకు సహాయం చేస్తుంటే మనలో పాజిటివ్ ఫీలింగ్స్ పెరుగుతాయని అన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215